ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 12-1-2026 | పేజీలు: 16





# కుక్కలు బాభోయ్..

భైంసా (దీష్ణుఱఅయి) పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం (ఘఎఱఅ ఐశీస్త్ర‌ఘఎం) సృష్టించింది. నిన్న(సోమవారం) ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. శునకం దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు.

**స్థానికుల ఆవేదన**

పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# భట్టుపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్‌కు ఘన ఆరంభం

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి 11 (ప్రజా జ్యోతి)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామంలో భట్టుపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) తొలి సీజన్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ సర్పంచ్ రాజేందర్ జాదవ్‌తో కలిసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్ ని ఎస్ఐ సందీప్ కుమార్ టాస్ వేసి పోటీలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన తొలి మ్యాచ్‌లో శివాజీ వారియర్స్ మరియు నక్షత్ర ట్రేడర్స్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌ను గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో వీక్షించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి సారించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుందని, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి గ్రామ స్థాయి టోర్నమెంట్‌లు యువత ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని తెలిపారు. గ్రామ సర్పంచ్ రాజేందర్ జాదవ్ మాట్లాడుతూ భట్టుపల్లి గ్రామంలో క్రీడలకు ప్రోత్సాహం అందించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ తరపున క్రీడా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ టోర్నమెంట్‌లో భట్టుపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పలువురు జట్లు పాల్గొనగా, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని పోటీలను తిలకించారు.





# నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరణ



**మంచిర్యాల, 11,జనవరి (ప్రజాజ్యోతి):** ఘట్కేసర్ సర్కిల్ లోని వెంటాద్రి టౌన్ షిప్ ఫేస్ 1 నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరణ జరిగింది. ఈకార్యక్రమంలో చౌదరి గూడ మాజీ ఉప సర్పంచ్, బైరు లక్ష్మణ్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహమద్, కాలనీ సంక్షేమ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, కాలనీ వాసులందరు ఐక్యత గా ఉండాలని, కాలనీ నుంచి చర్ల పల్లిరైల్వే స్టేషన్ కు బస్సు సౌకర్యం కొరకు కృషి చేయాలని, కాలనీ సమస్యల పై స్పందింస్తున్న కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# చిత మెగా వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేయడం అభినందనీయం

**పాత ఎల్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదివాసి గ్రామాల్లోనూ నిర్వహించాలి**



**ఖానాపూర్ జనవరి 11( ప్రజా జ్యోతి ) :** మానవానిలో ముఖ్యంగా మనిషి జీవితంలో ఆరోగ్యం ప్రథమమైనదని దీన్ని కాపాడే దిశలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల పాత ఎల్లాపూర్ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఉచిత మెగా వైద్య పరీక్షలతో పాటు మందులను అందజేయడానికి క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జపటేల్ అన్నారు ఆదివారం ఉదయం ఎల్లాపూర్ లో మెగా క్యాంపును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పరవస్తు క్రియేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పాతెల్లాపూర్ గ్రామాల్లో సేవలు వినియోగించుకోవడానికి కృషిచేసిన సర్పంచ్ సేవలు స్లాగనీయమని అయితే ఇవి ఇంతటితో ఆగకుండా నిరంతరంగా గ్రామాల్లో సాగిస్తూ గిరిజన ఆదివాసి గ్రామాల్లోగుడాల్లో కూడా క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు 13 రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు రావడం ఇందులో ముఖ్యంగా కార్డియాలజీ న్యూరో దంత వైద్య స్త్రీ ప్రత్యేక గైనకాలజిస్ట్ తో పాటు జనరల్ సర్జన్ డాక్టర్స్ హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి ఎల్లాపూర్ ప్రాంతంలో 2వేల500మంది రోగస్థులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేయడం పట్ల ఫౌండేషన్ తో పాటు స్థానిక సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి నిర్ణయాన్ని ప్రశంసించారు ఈ సందర్భంగా ఆ గ్రామ యువకులు రక్తదానం సైతం చేయడం గమనార్హం ఉచిత పరీక్షల్లో షుగర్ బిపి ఈసిజి కంటి పరీక్షలతోపాటు గుండె చెవి ముక్కు గొంతు పరీక్షలు నిర్వహించారు జనరల్ జ్వరము తదితర తాత్కాలిక వ్యాధులను గుర్తించి మందులు ఉచితంగా అందజేశారు ప్రజలకు విద్య వైద్య సహాయ సహకారాలకు తాము ముందుంటామని ఈ సందర్భంగా నిర్వాహకులు గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఏవైనా పరీక్షల్లో దీర్ఘ వ్యాధులుగా తేలితే హైదరాబాద్ నగరంలో ఉచిత సర్జ్ర చికిత్సలు ఆపరేషన్లు సైతం చేయిస్తామని అన్నారులఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాలకవర్గం యువజన సభ్యులు వాలంటీర్లు గ్రామ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ అమందా శ్రీనివాస్ వీరేశం బత్తుల నారాయణ కరిపే శేఖర్ ఫౌండేషన్ సభ్యులు ఎనగందుల సాయి కృష్ణ,శ్రీనివాస్ నారాయణ లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెంట ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల, పట్టణ అధ్యక్షులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మైనార్టీ నాయకులు షౌకత్ పాషా నేత శ్యామ్,కడార్ల గంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల సన్నాహ సమావేశంలో కేటీఆర్ తో ఖానాపూర్ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్

**: ఖానాపూర్ జనవరి 11( ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ :** జిల్లా పురపాలక సంఘాలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల వ్యూహాలపై సన్నాహక సమావేశం హైదరాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావుల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపూర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని బోత్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాజీ మంత్రి జోగు రామన్న బాల్క సుమన్ కోనేరు కోనప్ప రమాదేవి దుర్గమ్మ మల్లేష్ లోలం శ్యాంసుందర్ రాంకిషనణ్ రెడ్డి నడిపల్లి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ నిర్మల్ భైంసా ఖానాపూర్



మంచిర్యాల్ సిర్పూర్ కాగజ్నగర్ మందమర్రి తదితర మున్సిపాలిటీలో గెలుపే ధ్యేయంగా పనిచేస్తూ గెలుపు గుర్రాల అభ్యర్థులను ఎన్నుకోవాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీమంత్రి హరీష్ రావులు తెలిపినట్లు తెలిసింది

# గోదా కృష్ణ మందిరంలో ఘనంగా కూడార్రై ఉత్సవం



**ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలో గల గోదా కృష్ణ మందిరంలో ఆదివారం కూడారై ఉత్సవం అత్యంత వైభవంగా అర్చకులు వద్దిపర్తి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా 27వ రోజు గోదాదేవికి 108 గంగాలలో పాయసం నివేదన చేస్తారని దీనినే కూడారై ఉత్సవం అంటారని అర్చకులు తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరిస్తున్న గోదమ్మ రంగనాథుని సొంతం అయితే సుందర బాహు స్వామికి 108 గంగాలాలతో పాయస నివేద చేస్తానని మొక్కుకుంది .ఆ మొక్కు తీరక ముందే అమ్మ రంగనాథునిలో ఐక్యమయ్యింది. ఆ తర్వాత భగవద్రామానుజలు విషయాన్ని తెలుసుకొని



అమ్మ తరుపున 108 గంగాళాలతో పాయసం నివేదన చేసి అమ్మ మొక్కును తీర్చారని శాస్త్రం తెలుపుతుందని దీనిలో భాగంగా ధనుర్మాస ఉత్సవం చేసే ప్రతి వైష్ణవాలయాలలో 27వ రోజు ఈ పాయస నివేదన కూడా నిర్వహిస్తారని వివరించారు .గోదా గోష్టి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలయ కమాన్ నిర్మాణాదాతగా మాజీ ఏపీపీఎస్ సభ్యులు పి రవీందర్ రావు

**ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ కమాన్ నిర్మాణానికి దాతగా మాజీ ఏపీపీఎస్ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు ముందుకు రావడం పట్ల ఆలయ కమిటీ వర్షం వ్యక్తం చేసింది 29వ శ్రీ సాయిబాబా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జాతర సందర్భంగా వివిధ విరాళాలను సేకరిస్తున్న దరిమిల పట్టణంలోని స్థానిక ఐబీ చౌరస్తా వద్ద కమాన్ నిర్మిస్తానని అరవింద రావు హామీ ఇచ్చారని కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ బీసీ రాజన్న సంజీవరావు శేఖర్ర య్య రాకేష్ బండారి కిషోర్ కరిపే శ్రీనివాస్ దాసరి రాజన్న పరంకుశం శ్రీనివాస్ నిమ్మల శ్రీనివాస్ మహేష్ ద్యా వతి రాజేశ్వర్ ఆలయ అర్చకులు రామోజుల రామకృష్ణ శర్మ శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దాత రవీంద్రరావు సన్మానించారు

## ఉచిత శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకున్న ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం పార్టీ ఎల్లాపూర్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కొని ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో పాత ఎల్లాపూర్ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి స్థానిక నాయకులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న బాసర భక్తులు

**బాసర జనవరి 11 (ప్రజా జ్యోతి:** బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు నవీపేట్ మండల్ బినోల లో కాలభైరవ స్వామిని దర్శనానికి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు బయలుదేరారు బహుళ అష్టమి నీ కాలభైరవ అష్టమిగా భావించి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి కాలభైరవ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు



# ఉచిత శిక్షణ మరియు వంద శాతం ఉపాధి అవకాశాలు



మామడ జనవరి 12 ( ప్రజా జ్యోతి): ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ గత 20 సంవత్సరాలుగా నైపుణ్యాభివృద్ధి రంగంలో విశేష అనుభవంతో యువతకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రముఖ స్కిల్లింగ్ కేంద్రం. ప్రస్తుతం మన నిర్మల్ లో ఈ సంస్థ ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు వంద శాతం ప్లేస్‌మెంట్ సహాయం మరియు సర్టిఫికేట్ అందించబడుతుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు అందుబాటులో ఉన్న కోర్సులు మరియు శిక్షణ కేంద్రాలు తెలియజేశారు

ఆటోమోటివ్ (మెకానిక్, సేల్స్, మాన్యుఫాక్చరింగ్)

శిక్షణ కేంద్రం: హైదరాబాద్

శిక్షణ కేంద్రం: నిర్మల్

మల్టీ ఫంక్షనల్ ఆఫీస్ అసోసియేట్ (కంప్యూటర్ కోర్స్)

శిక్షణ కేంద్రం: నిర్మల్

హెల్త్ కేర్ కోర్స్

శిక్షణ కేంద్రం: కామారెడ్డి

శిక్షణ కాలవ్యవధి: 45-60 రోజులు

అర్హతలు:

విద్యార్హతలు: కనీసం 10వ తరగతి అపై ఇతర అర్హతలు ఉన్నవారు అర్హులు.

వయస్సు: 18 నుండి 33 సంవత్సరాలు అర్హులైన అభ్యర్థులకు అవకాశంప్రవేశాలు ప్రారంభమ య్యాయి. ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు శాంతి వర్ధన్, మరియు తారక్ గార్లు తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:

9133003389

9959865645 ఈ ట్రైనింగ్ సమయంలో భోజనం మరియు వసతి సౌకర్యాలు ఉచితంగా కనిపించ బడుతుందని నిర్వాహకులు తెలిపారు

# స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి ఆహ్వానం



మామడ జనవరి 12 (ప్రజా జ్యోతి): భారతదేశ యువతకు మార్గదర్శకుడిగా, హిందూ ధర్మ వైభవాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా, మన పొన్కల్ గ్రామం లో స్వామిజి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ పవిత్ర సందర్భంలో గౌరవనీయులు సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకమండలి సభ్యులు, పంచాయతీ సెక్రటరీ గారికి వీ డి సి గౌరవ బృందం, వీటిడిసి గౌరవ సభ్యులు, వి‌ఈ‌డిసి గౌరవ సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు,గ్రామంలోని యువత, మీ విలువైన సందేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము అని విశ్వహిందూ కార్యకర్తలు పిలుపునిచ్చారు

**కార్యక్రమ వివరాలు:**

తేదీ: 12- 01- 2026

సమయం: ఉదయం 9 గంటలకు

స్థలం: స్వామి వివేకానంద చౌక్ (జెండా) వద్ద కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు మీ బిజీ షెడ్యూల్‌లో నుండి కొంత సమయం కేటాయించి కార్యక్రమానికి ఘన విజయం చేయవలసిందిగా విశ్వహిందసభ్యులు సభ్యులు పేర్కొన్నారు

# డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షకు 361మంది హాజరు

నిర్మల్, జనవరి 11 (ప్రజాజ్యోతి): నిర్మల్ పట్టణంలోని జరుగుతున్న డ్రాయింగ్ ,టైలరింగ్ సాంకేతిక పరీక్షకు రెండవ రోజైన ఆదివారం రోజున 361 మంది హాజరైనట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. మూడు విభాగాలలో మొత్తం 455 మంది విద్యార్థులకు గాను ఉదయం 361 మంది, పగలు 416మంది విద్యార్థులు కు గాను 325 మంది హాజరైనట్టు వెల్లడించారు. ఉదయం జరిగిన డ్రాయింగ్ హయ్యర్ లో 130 మంది గాను 114 మంది, లోయర్ డ్రాయింగ్ లో 286 మంది గాను 211 మంది ,టైలరింగ్ హయ్యర్ లో 39 మందికి గాని 36 మంది, హాజరైనట్లు పేర్కొన్నారు .అలాగే సాయంత్రం జరిగిన డ్రాయింగ్ లోయర్ లో 286 మందికి గాను 251 మంది, డ్రాయింగ్ హయ్యర్ లో ఒక 130 మందికి గాను 114 మంది హాజరయ్యారని తెలియజేశారు

# గడలపల్లి పహండి కుప్పర్ లింగో జాతర పోస్టర్ ఆవిష్కరణ

తిర్యాని జనవరి 11 (ప్రజాజ్యోతి): మండలంలో గడలపల్లి గ్రామపంచాయతీలో గల పవన్ మడుగు పుణ్యక్షేత్రంలో గిరిజనులు నిర్వహించే పహండి కుప్పర్ లింగో జాతర జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఎస్పై వెంకటేష్ ఆదివాసీ నాయకులు గుణవంత్, సర్పంచ్ శంకరమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 16 నుండి జాతర సంబరాలు 18 వరకు జరగనున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తజనం హాజరై జాతరను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్సకోల శ్రీదేవి, జడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కట్టి, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు





## కోడార్రై పర్వదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి : ధనుర్మాసం సందర్భంగా గోదా రంగనాథు ల ప్రత్యేక పూజల్లో భాగంగా 27వ రోజు జరుపుకునే కూడార్రై పర్వదినం జరిగింది ఈ సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర ఆలయ వేద పండితులు చక్రపాణి నరసింహ మూర్తి,గోదా కృష్ణ ఆలయ అర్చకులు వద్ది పర్తి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో భక్తులతో పాటు ఆదివారం స్థానిక కిరణ్ కుమార్ భవాని ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు

## వైభవంగా కూడార్రై ఉత్సవం



మామడ జనవరి 12 (ప్రజా జ్యోతి): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మామడ మండలంలోని శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడార్రై ఉత్సవాలను అత్యంతవైభవంగా నిర్వహించారు. 108 ఇత్తడి, గంగాళాల్లో పాయసాన్ని గోదా రంగనాథ స్వామికి నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదా దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తిరుప్పావై 27వ పాశురాన్ని పఠించారు. అర్చకుడు మరింగంటి రామ చంద్ర చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చిట్యాల రాజ రెడ్డి, ఉపాధ్యక్షుడు క్యాషియర్ కంకర్ల శ్రీను మరియు గ్రామ విడిసి సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## మామడ మండల కారోబార్ల సంఘం ఎన్నిక

మామడ జనవరి 12 (ప్రజా జ్యోతి): మామడ మండల కారోబార్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ముదసిర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్, శ్రావణ్ కుమార్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా రవీందర్, రమణ, కోశాధికారిగా సురేందర్ బాధ్యతలు చేపట్టారు. సలహాదారులుగా లక్ష్మణ్, విద్యాసాగర్ వ్యవహరిస్తారని సంఘం తెలిపింది. కారోబార్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కొత్త కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందన్నారు.



# నిర్మల్ పట్టణంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



**నిర్మల్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని నాయుడువాడ, రాంరావ్ బాగ్, బంగల్పేట్ , బంగల్ పేట్, బోయివాడ, వెంకటాద్రిపేట్, బెస్తవార్ పేట్, కాల్వగడ్డ, గాంధీచౌక్, కాలనీ వాసులతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు, పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయంపై ఉక్కుపాదం

**జిల్లా వ్యాప్తంగా దుకాణాలు, స్టేషనరీల పై ఆకస్మిక తనిఖీలు**

**కఠిన చర్యలు తీసుకోబోతున్న జిల్లా పోలీసులు**

**చైనా మాంజా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి రాజీ ఉండదు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఈ రోజు చైనా మాంజా (చైనీస్ నూలు, నైలాన్ మాంజా) విక్రయాలపై జిల్లా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలు, స్టేషనరీ షాపులు, ఇతర విక్రయ కేంద్రాలలో నిషేధిత మాంజా విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై విస్తృతంగా పరిశీలించారు.చైనా మాంజా వినియోగం ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదకరమని, గతంలో పక్షులు, వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణ నష్టం కూడా సంభవించిన సందర్భాలు ఉన్నాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం చైనా మాంజా విక్రయం, నిల్వ మరియు వినియోగాన్ని పూర్తిగా నిషేధించిందని స్పష్టం చేశారు.నిషేధాన్ని ఉల్లంఘించి చైనా మాంజా విక్రయించినా, నిల్వ ఉంచినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో అన్ని మార్గాల ద్వారా జరుగుతున్న విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు చైనా మాంజా కొనుగోలు చేయకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా నిషేధిత మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, 112 కు తెలియజేయాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లలను చైనా మాంజా వినియోగించకుండా అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**సిరికొండ, జనవరి 11, (ప్రజా జ్యోతి):** మారు మూల గ్రామాల్లో గిరిజ నులు వారి సంస్కృతి సాంప్ర దాయాలను కాపాడు కుంటూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గు డుం బా, కల్తీ సారా, గంజాయి తది తర మత్తు మందులకు దూ రంగా ఉండాలని, వాటిని సా గు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని, ప్ర భు త్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని, పోలీ సులు మీకోసం ఎల్లప్పుడూ అండగా ఉంటారని సిరికొండ ఎస్ ఐ పూజా అన్నారు. మా రుమూల గిరిజన గ్రామం లేండి గూడా లో పోలీసుల ఆధ్వర్యం లో ఆదివాసి గిరిజనులకు బ్లాం కెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పూజా మాట్లాడుతూ ఈ సంవత్సరం చలి తీవ్రత ఎక్కువగా ఉంద ని, మారు మూల గిరిజన గ్రా మాలలో గిరిజనులకు చలి తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మే రకు పోలీసులు గిరిజనులకు బ్లాంకెట్ లు పంపిణీ చేయడం జరుగుతుందని, వీటిని సద్వి నియోగం చేసుకోవాలి అని ఆ మె కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాదవ్ దినేష్, మాజీ సర్పంచ్ జాదవ్ బిక్కు, గ్రామ పోలీసు అధికారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# కొంకన్న దేవునికి ప్రత్యేక పూజలు

**బోథ్, జనవరి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొంకన్న దేవునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆ దేవునికి పద్మశాలి కులస్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నట్లుగా తెలిపారు. ముఖ్యంగా పాడిపంటలు పశు సంపదతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆసాల సదాశివ్ సంతోష్ ఎర్రన్న రాజేశ్వర్ గణేష్ చంద్రకాంత్ శ్రీనివాస్ రమణ రవి నారాయణ కుల బాంధవులు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న సర్పంచ్



**బోథ్, జనవరి 11 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోనిగ్రామ పంచాయతీ కాలనీలో ప్రజలు నీటి వసతి కొరకు మోటారు బిగించి ఇవ్వాలని నూతన సర్పంచ్ ని కోరడంతో యల్ల బిందూజ సుధీర్ రెడ్డి ఆదివారం కాలనీ వాసుల కోరిక మేరకు మోటారు బిగించడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీ వాసులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో తెలంగాణ ఉద్యమకారుల ప్రస్తావన

**ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ**

**నిర్మల్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీలో తెలంగాణ ఉద్యమకారుల ప్రస్తావన చేసిన నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే వసతి గృహంలో కలిసి, సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమవంతు సాహయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రచయితల సంఘం నిర్మల్ జిల్లా కన్వీనర్ జాధవ్ పుండలిక్ రావు పాటిల్,రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ శంకర్, సర్సాపూర్ మండల్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సూరా నవీన్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ, ఇస్మాయిల్ షరీఫ్, దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.



# వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం కృషి

**అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ లో జయంతి వే డుకల్లో వడ్డే ఓ బన్న విగ్రహావి ష్కరణ**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 11, (ప్రజా జ్యోతి):** వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆశయాల కనుగుణంగా పనిచేయాలని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ సమస్యల సాధ న కోసం పాటుపడాలని అది లాబాద్ ఎమ్మెల్యే పాయల శం కర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఆదివారం వడ్డే ఓబ న్న జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అ ధికారులు, వడ్డెర సంక్షేమ సం ఘం నాయకులు, సభ్యులు వ డ్డే ఓబన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీడి త వర్గాల హక్కుల కోసం జీవి తాంతం పోరాడిన మహనీ యుడు వడ్డే ఓబన్న అని కొని యాడారు. ఈస్ట్ ఇండియా కం పెనీ పాలనలో వడ్డెర జాతిపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా మొదలైన సంఘ ర్షణను సాయుధ పోరాటంగా మలిచిన సంఘటన లో కీలక పాత్ర ఓబన్నదేనని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఇలాంటి వీరయోధుల జ యంతులను ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి పోరాట గాథలను నేటి తరాలకు పరిచ యం చేయడంలో ఇవి కీలకమ ని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధి కారి రాజలింగు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, సభ్య లు, ఇతర అధికారులు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా మాజీ మంత్రి జోగు రామన్న

**ఐటీ టవర్ లో 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత**

**ముగిసిన క్రికెట్ పోటీలు**

**మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమెంధర్**



**ఆదిలాబాద్ టౌన్, జనవరి 11, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ విద్యార్థులకు, ని రు ద్యోగులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తూ మాజీ మంత్రి జోగు రామన్న అండగా నిలుస్తున్నారని, ఆదిలాబాద్ లో ఐ టీ టవర్ నిర్మాణాన్ని చేపట్టి మూడువేల మంది నిరుద్యోగ యువతకు మూడు వేల ఉద్యోగాలు కల్పించేలా కృషి చే యడం జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణం లోని భగత్ సింగ్ నగర్ లో ఏ ర్పాటుచేసిన క్రికెట్ పోటీలో ఫై నల్ కార్యక్రమంలో మాజీ ము న్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పాల్గొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్పింగ్ యూత్ చేపట్టిన క్రికెట్ టోర్నమెంట్ నే డు ఫైనల్ కు చేరుకున్నాయి. లేఅబశ్రీశ్రీవన్ ఛాలెంజర్స్ వర్సెస్ రిజిం గ్ స్టార్ జట్లు తలపడగా 51 ప రుగుల తేడాతో11 ఛాలెంజర్స్ గెలుపొందింది. ఈ ఫైనల్స్ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పాల్గొ ని ఇరు జట్లకు కప్పుతో పాటు నగదు పురస్కారాన్ని అందజే శారు. అనంతరం క్రీడాకారుల కు అభినందనలు తెలియ జే శారు. జోగు ప్రేఅబశ్రీశ్రీమేందర్ మా ట్లాడుతూ క్రీడలలో గెలు పోట ములు సహజమని ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ముందుకు పోవాలన్నారు... క్రీడల ద్వారా ఉన్నతమైన లక్ష్యాలను అందుకోవచ్చు అన్నారు.. జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జోగు భోజన్న ఆశమ్మ క్రికెట్ టోర్నమెంటు ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ జోగు ఫౌండేషన్ ముందు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మ పాల్, కొండ గణేష్,స్వాగత్, సలీం,ఇమ్రాన్, బుట్టి శివ, నిజాముద్దీన్,మహేష్, తదితరులు పాల్గొన్నారు..

# సదర్మాట్ పై బిఆర్ ఎస్ రాజకీ యం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు మల్లేష్ యాదవ్**



**కడెం,జనవరి 11(ప్రజా జ్యోతి):** సదర్మాట్ ఆయకట్టు విషయం లో శనివారం కడెం లో నిరసన చేపట్టటం సరికాదని కడెం మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లే ష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేల భూషణ్, జిల్లా నాయకుడు పొద్దుటూరి సతీష్ రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా కడెం లో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉన్న ప్పుడు సదర్మాట్, కడెం ప్రాజె క్టు గురించి ఎందుకు మాట్లాడలేదని,ఇపుడు ఈ నిరసన తెలి పిన వారి లో ముందు వరుస లో ఉన్నారు. అందరు అప్పు డు బీఆర్ఎస్ లోనే ఉన్నారు. కదా అప్పుడు లేవని నోర్లు ఇ పుడు ఎందుకు రాద్ధాంతం చే స్తున్నారని,గత ప్రభుత్వ పదేళ్ల లో వైఫల్యంలో సదర్మాట్,కడెం ని కనీసం పట్టించుకొక నిర్లక్ష్యం తో వివక్షతో చూసారని, కాంగ్రెఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కడెం ప్రాజెక్టు కి ఎమ్మె ల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక చొరవ తో కడెం ప్రాజెక్ట్ కి పూర్తి స్థాయి లో పనులు అయినాయని, సదర్మాట్ అంశం పై కూడా ఎ మ్మెల్యే బొజ్జు పటేల్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అం టేనే రైతల పార్టీ అని వచ్చే ఎఅబశ్రీశ్రీన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కొందరు రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంకల్పం కోసం రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. పదేళ్ల



# టీఎస్జిఎచ్ఎంఏ రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**నిర్మల్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ లను,నిర్మల్ జిల్లా రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గంటలో దోపిడి కేసును చేదించిన టూ టౌన్ పోలీసులు

**ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్**

**రూ 1000 నగదు, సెల్ఫోన్, ద్విచక్రవాహనం స్వాధీనంలి**

**అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**టూ టౌన్ సిఐ నాగరాజు**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 11, (ప్రజా జ్యోతి):** నువ్వు గంటవి వీధిలోని ఆదిలాబాద్ పోలీసులు దోపిడీ కేసును చే దించారు. దొంగ త నానికి పాల్పడ్డ ముగ్గురు నింది తులను అరెస్ట్ చేసి రిమాండ్ పంపారు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో ఆదిలా బాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కెట్ యార్డ్ వ ద్ద బాధితుడు మునేశ్వర్ గౌరవ్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో ముగ్గురు తెలియని నిందితులు ఒక వా హనంపై వచ్చి అతనిని అడ్డు కొని బలవంతంగా అతని వద్ద ఉన్న 1050 రూపాయలను సె ల్ఫోన్ లాక్కొని పారిపోయా రు. మరుసటి రోజు అనగా ఆ దివారం ఉదయం 10 గంటల కు స్థానిక టూ టౌన్ పోలీస్ స్టే షన్ నందు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన పోలీసు యంత్రాంగం హుటా హుటిన నిందితులను గుర్తించి గంటలో పు వారిని పట్టుకున్నారు. నిం దితులు గజ్బే కరణ్ (27) ం/శీ సంజయ్, వెల్డింగ్ వర్కర్, నెఅబశ్రీశ్రీ హ్రూ చౌక్. షేక్ మోయిన్, డా ల్డా కంపెనీ ఏరియా, అర్బాజ్ ఖాన్ (21), కుర్షిత్ నగర్ లుఅబశ్రీశ్రీ గా గుర్తించారు. జల్సా లకు అల వాటు పడి నేరాన్ని చేయడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి దోపిడీ చేసిన డ బ్బు నుండి వెయ్యి రూపాయఅబశ్రీశ్రీ ల నగదు, సెల్ఫోన్, దోపిడీకి యత్నించిన వాహనాన్ని స్వా ధీనం చేసుకొని ముగ్గురి పై ఆ దిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, రి మాండ్ కు తరలించడం జరి గిందని తెలిపారు. గంటలోపు చేదించిన కారణంగా జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



# ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా.ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**అంగరంగ వైభవంగా శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయ జాతర**



**జన్నారం,జనవరి11(ప్రజాజ్యోతి) :** శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయ అభివృద్ధి కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో వీర్ల గుట్టపై ఉన్న శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయ జాతరను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఆలయ పూజారి భూమన్న ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ఆవరణలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని,ఆలయ సమీపంలో సిసి రోడ్డు వెయిస్తామని హామీ ఇచ్చారు.ప్రధాన రహదారి నుండి ఆలయం వరకు ఉన్న రహదారి అటవీ శాఖ పరిధిలో ఉన్నందున అక్కడ రోడ్డు వేయించడానికి అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటానన్నారు.గతంలో జిల్లాలో అటవీ శాఖ మంత్రి ఉన్నప్పటికీ భారీ వాహనాల అనుమతి సాధ్యం కాలేదని, ఇప్పుడు అవుతుందా అని ప్రతిపక్షాలు హేళన చేశాయని, కానీ భారీ వాహనాల అనుమతిని తీసుకొచ్చానన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం లో ఏ సమస్య ఉన్న పదవి కాలంలో పరిష్కారం చేస్తానని అన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను ఘనంగా సన్మానించారు.జాతర కు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో నగురు అంజయ్య,శంకరవ్వ,శ్రీకాంత్,వరుణ్ లు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి ఛైర్మన్ కొట్నాక తిరుపతి, లక్షెటి పేట సిఐ రమణమూర్తి, లక్షెటిపేట, దండేపల్లి, జన్నారం ఎస్సైలు గోపతి సురేష్,తహసోద్దీన్, గొల్లపల్లి అనూష,పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్ , మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ నర్సింగరావు, గౌరవ అధ్యక్షుడు చిలువేరి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కోడి జుట్టు రాజన్న, కోశాధికారి పిల్లి మల్లయ్య, నేతలు కనకయ్య, శంకర్, సుధీర్, గోపాల్, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ విజేతగా డబ్బా వారియర్స్ జట్టు..

**చింతలమానెపల్లి :జనవరి 11,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో డబ్బా సర్పంచ్ సంతోష్ డోంగ్రి, దాతల సహకారంతో డబ్బా గ్రామపంచాయితీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ నాలుగు రోజులుగా రసవత్తరంగా సాగింది ఈ కబడ్డీ టోర్నమెంట్ లో దాదాపుగా యాభై జట్లు పాల్గొన్నాయి. శనివారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్లో డబ్బా వారియర్స్ వర్సెస్ వీరవెల్లి జట్లు ఆఖరి నిమిషం రైడ్ వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఫైనల్ మ్యాచ్లో డబ్బా వారియర్స్ జట్టు సంచలన విజయం సాధించి రసవత్తరంగా సాగిన మ్యాచ్ ను చూడటానికి వచ్చిన అభిమానులు ఆనంద పరిచి సంతోషాన్ని కలిగించింది. రన్నరప్ గా వీరవెల్లి జట్టు నిలిచింది. ఈ కబడ్డీ టోర్నమెంట్ విజేతగా నిలిచిన డబ్బా వారియర్స్ జట్టుకు డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రి,మొదటి బహుమతి పదిహేను వేల రూపాయల నగదును,షీల్డ్ వార్డు సభ్యులు అద్దాల శ్రీకాంత్ అందజేశారు. రన్నరప్ గా నిలిచిన వీరవెల్లి జట్టు కు ద్వితీయ బహుమతిని,డబ్బా గ్రామ ఉప సర్పంచ్ టాకిరె మౌనిక వరప్రసాద్ ఎనిమిది వేల రూపాయల నగదును,షీల్డ్ జాగరి శ్రీకాంత్ అందజేశారు. బహుమతుల ప్రధానం కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం,చింతలమానెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుల్కరి ఉమ మహేష్, డబ్బా యువ నాయకుడు రాంటెంకి దినేష్,జుమిడి సాగర్,డబ్బా స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ రాంటెంకి దేవాజి సార్,బుర్ర మహేందర్ గౌడ్, డబ్బా గ్రామ యూత్ అధ్యక్షుడు కుర్మిళ్ళ కళ్యాణ్ బాబు,పిఈటీలు శంకర్,జిల్లపెల్లి ప్రవీణ్ , వార్డు సభ్యులు అంగోల్ల చిలుకయ్య,జుమిడి సుక్ దేవ్,చింతపుడి సదానందం ,కో ఆప్షన్ సభ్యులు పఠాన్ మునావర్ ఖాన్, గ్రామ యువకులు, క్రీడాకారులు, నిర్వాహక కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు జాగరి శ్రీశైలం, ప్రేక్షకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

**జన్నారం,జనవరి11(ప్రజాజ్యోతి) :** ఈ నెల 20 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారులు నిర్వహించే పోరు దీక్షకు సంబంధించిన గోడప్రతులను మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కొండుకూరి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 550 మంది కళాకారులకు మాత్రమే సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాలుకు గజ్జగట్టి భుజాన గొంగడేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటపాటలతో ప్రజలను చైతన్య పరచడం జరిగిందని కానీ 550 మంది మాత్రమే ఉద్యోగాలు కల్పించడం జరిగిందని ఇంకా ఎంతోమంది ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఆటపాట ఉపాధి లేక అల్లాడిపోతున్నాము. నిరుద్యోగ కళాకారుల కుటుంబాలు రోడ్డున పడి పూట గడవని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని ,గత 12 సంవత్సరాలుగా శాంతియుతంగా పోరాటం చేస్తున్నాము కానీ గత ప్రభుత్వం మరియు ఈ ప్రభుత్వం కళాకారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. కావున ఈనెల 20వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే పోరు దీక్షకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధూంధాం కళాకారుడు లింగంపల్లి రాజలింగం, గూడ రాజేందర్, కొల్లూరు రమేష్, కొండకూరు ప్రశాంత్, జిలకర హరీష్ తదితరులు పాల్గొన్నారు

# చోర్పల్లి గ్రామ ఉప సర్పంచ్ చిట్ల నారాయణకు శాలువాతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11 ప్రజా జ్యోతి:** బెల్లంపల్లి మండలంలోని ఎల్లారం పోచమ్మ దేవాలయంలో ఆదివారం అనుకోకుండా కలుసుకున్న సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవంగా వార్డు సభ్యుడిగా ఎన్నికై, రెండోసారి చోర్పల్లి గ్రామ ఉప సర్పంచ్గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్ల నారాయణ ను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ పర్యవేక్షకులు శ్రీనివాస్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు రానున్న రోజుల్లో చిట్ల నారాయణ రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల విద్యాధికారి అనుకుమార్, సహాయ విద్యాధికారి పోషన్నా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు చిట్ల తిరుపతి, శంకర్, తిరుపతి, సాయి, సాయి నాథ్, సంజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మధ్యే ప్రజా నేతగా సుగుణక్కా ఆసిఫాబాద్‌లో మార్నింగ్ వాక్‌తో సమస్యల పరిశీలన

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జనకాపూర్, వైఎస్ఆర్ నగర్, ఆర్ఆర్ కాలనీల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల పరిస్థితి, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర అంశాలపై సుగుణక్క స్వయంగా పరిశీలన చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అవసరాలను తెలుసుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని



సుగుణక్క పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణకు మూల ధారణ:బాధితుడు శరత్ చంద్ర

**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** అవినీతి అక్రమాలను ప్రశ్నించి,వెలుగులోకి తెస్తే ఊరిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాడానికి వీలు లేదని చిన్నచూపు ఎంతవరకు సమంజసం కాదని,కుల బహిష్కరణకు మూల ధారణమని బాధితుడు శరత్ చంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఇది ఒకంతకు కుల బహిష్కరణకు మూల కారణమని సందేహం కలుగుతుందన్నారు. కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన బాధితుడు దుర్గం శరత్ చంద్ర ఈ సందర్భంగా ఆదివారం మీడియా తో మాట్లాడారు.. తాను గ్రామాభివృద్ధికి సేవలు అందించినా, అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ వెలుగులోకి తెస్తే ఇది గమనించిన గ్రామంలోని కొంతమంది అనుమాన దృష్టితో చూడటం ప్రారంభించారని సంకోసించారు.దుర్గం శరత్ చంద్ర తాతయ్య దుర్గం మల్లయ్య గ్రామ హితం కోసం గతంలోనే డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్వహణకు 8 గుంటల భూమిని దానంగా ఇచ్చారని తెలిపారు. ఆ దాన భూమిలోనే కమిటీ హాల్ నిర్మాణం జరిగిందన్నారు. ఇది గ్రామ చరిత్రలో కీలక ఘట్టంగా గ్రామస్తులే అప్పట్లో ప్రశంసించారన్నారు. ప్రస్తుతం అదే భూమిలో బుద్ధుని మందిరం నిర్మాణం కొనసాగుతోందని,



ఇది సమానత్వం, శాంతి, మానవత్వానికి ప్రతీకగా గ్రామానికి గర్వకారణమైన విషయం అన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల మాటలు విని గ్రామంలోని కొందరు పెద్దమనుషులు దుర్గం శరత్ చంద్రను తొక్కేందుకు పన్నగాలు పన్నుతున్నారని భావించారు. బాధితుడు బుద్ధుని మందిరం కోసం చందా ఇవ్వలేదన్న బుద్ధుని మందిరం కోసం చందా ఇవ్వలేదన్న నెపంతో కారణాన్ని చూపుతూ, దుర్గం శరత్ చంద్ర కుటుంబాన్ని సామాజికంగా, కులపరంగా బహిష్కరించినట్లు బాధితుడు దుర్గం శరత్ చంద్ర ఆరోపించారు.ఈ విషయమై ప్రశ్నించగా మేమంతా గ్రామస్తులు కలిసి కులానికి దూరంగా ఉంచాం అని కొంతమంది గ్రామస్తులు చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఇది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌లోని సెక్షన్ల ప్రకారం సామాజిక బహిష్కరణగా పరిగణించబడే నేరమని బాధితుడు పేర్కొంటున్నారు. ఈ రోజు నన్ను టార్గెట్ చేశారూరేపు. ఇంకెవరని చేస్తారని జంకుతున్నారు. గ్రామమంతా కలిసి ఎంతమందిని కుల బహిష్కరణ చేస్తారని గ్రామంలో పలువురు భయాందోళనకు గురవుతున్నారు అంటూ దుర్గం శరత్ చంద్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన కాలనీ వాసులు.

**జన్నారం,జనవరి11(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీలంక కాలనీ వాసులు ఆదివారం రోజున భారీ మెజార్టీతో గెలుపొందిన పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి,వార్డ్ సభ్యుడు మోసిన్ షా ఖాన్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ కి చెందిన పలు సమస్యలను వారికి విన్నవించగా ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పొనకల్ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# ఆదిలాబాద్ ఎంపీఎంపీ గోడం నగేష్‌కి ఆహ్వానం

కెరమెరి మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) గ్రామంలో ఈ నెల



12 నుంచి నిర్వహించనున్న స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ 26వ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌ను గ్రామస్తులు ఆహ్వానించారు. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని కూడా అందజేశారు. అనంతరం ఎంపీ గోడం నగేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, గ్రామ పటేల్ పెందోర్ దంబీరావు, పెందోర్ శ్రీనివాస్, మడవి శంకర్, మడవి తుకారాం, భీంరావు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ చూపిన బాట మనందరికీ ఆదర్శనీయం:ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** మండలం నవేగాం గ్రామంలో భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి విగ్రహ ప్రాంగణంలో కొబ్బరికాయ కొట్టి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన బాట మనందరికీ ఆదర్శనీయం అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం పట్ల నేడు మనందరికీ సమాన హక్కులు, అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రెబ్బన మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, కైరిగాం సర్పంచ్ ముంజం రూపేశ్వర్, వంకులం సర్పంచ్ అజ్మీరా మురళి,ఉప సర్పంచ్ మానేం నాగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కర్నాతం సంజీవ్ నాయకులు వడాయి పోశం,దోమల వెంకన్న, దోమల పోషన్న, కర్నాతం వెంకన్న, ఓమాజీ, బాబురావు, పంబాల శ్రీనివాస్, శంకర్ నాయక్,భారతీయ బౌద్ధ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



**అనిల్ అన్న యువ సైన్యం పిలుపు**

**?తిర్యాణి, జనవరి 11(ప్రజా జ్యోతి):** యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందడమే కాకుండా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం చేకూరుతాయని అనిల్ అన్న యువ సైన్యం పేర్కొంది. ఆదివారం మండల కేంద్రంలో అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు క్రీడాకారులకు ప్రతేక అభిందనాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుమండ్ల వెంకటేశం బొల్లం శంకర్, ఎస్సీ సెల్ తిర్యాణి మండల అధ్యక్షులు పడగల అమర్, యూత్ మండల్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, తిర్యాని సర్పంచ్ మడావి రాజేష్, జువ్వాజీ వైభవ్ గౌడ్,కుర్సెంగ శ్రీనివాస్ పడాల శేఖర్ భోగే రవి తదితర క్రీడాకారులు పాల్గొన్నారు

# మున్నూరు కాపులు ఐక్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు

- కాపులను ఐక్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుంది
- మున్నూరు కాపు సంఘం నాయకులు
- మంచిర్యాల జిల్లాస్థాయి మున్నూరుకాపు సంఘం-2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్నూరు కాపులు ఐక్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మున్నూరు కాపు సంఘం నాయకులు తెలిపారు. శ్రీపతి సురేష్ అధ్యక్షతన మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళణం, సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం-2026 క్యాలెండర్ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సత్తన్న, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోట శ్రీనివాస్లతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులున్నారని, బీసీలు రాష్ట్రంలో 56 శాతం ఉన్నారని, అందులో 18 శాతం మున్నూరు కాపులున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో 70 వేల ఓటర్లున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక మంది కాపు ప్రజా ప్రతినిదులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాపులను ఐక్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు. సంఘం బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సత్తన్న, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిది భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటి సభ్యులు పెంచాల వేణు, పెద్దపల్లి కోటిలింగం, ధర్ని మధూకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, నాయకులు రాళ్లబండి రాజన్న , పడాల రవిందర్, మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్, వార్డు కన్వీనర్లు పానగంటి వినయ్, ఆకుల లక్ష్మన్, , సకినాల నర్సయ్య, సిద్దం నారాయణ, గుమ్మడి తిరుపతి, ఉడెం వెంకటస్వామి, అడె మధూకర్, సీపతి సదయ్య, అగ్గు సాగర్, పొగాకు రమేష్, పెద్దపల్లి రామయ్య, రౌతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం

- వృద్ధులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు

**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో "పోలీసులు మీకోసం" కార్యక్రమాన్ని ప్రజలకందుబాటులోకి తీసుకొచ్చి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేష్ ల నేతృత్వంలో గత నెల నీల్వాయి మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం (ఫ్రీ ఐ మెడికల్ క్యాంపు) నిర్వహించారు .ఈ శిబిరాన్ని చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ శ్యగదీశ్వర్ రెడ్డి సమన్వయంతో నిర్వహించగా, మంచిర్యాల కంటి శస్త్ర వైద్యుల బృందం ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ శిబిరంలో సుమారు 200 మంది వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుల పరీక్షల్లో 64 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించగా, చెన్నూర్ రూరల్ సీఐ , నీల్వాయి ఎస్ఐ లు ప్రత్యేక చొరవ తీసుకొని ఇప్పటి వరకు మండలంలోని 40 మందికి మంచిర్యాల పట్టణంలోని పవన్ ఆప్టికల్స్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించటం జరిగింది. మిగిలిన వారికి కూడా త్వరలో కంటి శస్త్రచికిత్సలు కొనసాగనున్నట్లు వారు తెలిపారు. అలాగే, గత నెలలో నిర్వహించిన "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని పేద, వృద్ధుల సహాయార్థం సుమారు 100 మందికి దుప్పట్లను మంచిర్యాల డీసీపీ , జైపూర్ ఏసీపీ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు .ఈ సందర్భంగా చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ జగదీశ్ లు మాట్లాడుతూ, పోలీసులు కేవలం లా అండ్ ఆర్డర్ పరిరక్షణకే పరిమితం కాకుండా, సమాజ సేవలో కూడా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తామని, ఇకపై కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా తమవంతు సహాయక కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.





# అగర్వాడలో తాగునీటి బోరింగ్ పునరుద్ధరణ

**సర్పంచ్ కృషికి గ్రామస్థుల కృతజ్ఞతలు**

**కెరమెరి, జనవరి 11 (ప్రజా జ్యోతి):** కెరమెరి మండల కేంద్రంలోని అగర్వాడ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు సమీపంలో ఉన్న తాగునీటి బోరింగ్ చేతి పంపు గత కొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో గ్రామస్థులు, వ్యవసాయ కూలీలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని వార్డు గ్రామస్తులు స్థానిక సర్పంచ్ వాడ్గురే రోజాకు తెలియజేశారు. వెంటనే స్పందించిన సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకుని చెడిపోయిన బోరింగ్ చేతి పంపుకు తక్షణమే మరమ్మత్తులు చేయించారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య కొంత మేరకు పరిష్కారమైంది. బోరింగ్ పునరుద్ధరణ పనుల్లో గ్రామస్థులు, స్థానికులు పాల్గొని సహకారం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాడ్గురే రోజా మాట్లాడుతూ, "గ్రామంలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం మా ప్రాధాన్యత" అని తెలిపారు. గ్రామస్తులు సర్పంచ్ చొరవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ఇది ఒక ఆదర్శవంతమైన చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాణి విద్యుత్ శాఖ ప్రజా బాట



**తిర్యాని జనవరి 11 (ప్రజా జ్యోతి ):** మండలంలోని గోయిగాం గ్రామపంచాయతీలో ఆదివారం రోజున తిర్యాని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, వ్యవసాయ తర విద్యుత్ సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే రైతులు తెలియజేయగలరు పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఫీజు పోయినచో వారు ఇటువంటి పనులు చేయకుండా విద్యుత్ తీగలు కిందకు ఉన్న కరెంటు స్తంభాలు వంగి ఉన్న వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు దండాలు కట్టకుండా ఉండాలని పేర్కొన్నారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగినచో నేరుగా ముట్టకుండా సిబ్బందికి తెలియజేయవలసిందిగా కోరారు విద్యుత్ ఆన్లైన్ కంప్లైంట్ నెంబర్ 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా నేరుగా తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ టేకం భీము, ఉప సర్పంచ్ ముక్కెర సరిత, వార్డు మెంబర్ చిక్రం జుగాడి, రావు పోలాస రమేష్, మరియు గ్రామపంచాయతీ ప్రజలు రైతులు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ వి. రామ్ రెడ్డి ఏ ఎల్ ఎం అరుణ్ కుమార్, నిరంజన్ లక్ష్మణ్ ఎన్ ఎమ్ ఆర్ రాజేందర్, రతీష్, పాల్గొన్నారు

# ప్రాణాలు తీసే పతంగులతో జర పదిలం

సామాజిక వేత్త ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రాణాలు తీసే పతంగులతో జర పదిలంగా ఉండాలని సామాజిక వేత్త ,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు .భారత దేశం ఎన్నో ఆటలకు క్రీడలకు పుట్టినిల్లు. కబడ్డీ, హాకీ, క్రికెట్, ఫుట్ బాల్,వాలీ బాల్,బాస్కెట్ బాల్ పరుగు పందెం,పోలో లాంటి ఆటలు క్రీడ స్థలంలో కానీ మైదానంలో ఆడుతూఉంటారని, ఈత లాంటివి నీటిలో, క్యారమ్స్,టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్,చదరంగం, వైకుంఠ పాళీ, అష్టా చమ్మ లాంటివి ఒక గదిలో ఆడుతుంటారని, కానీ ఒక వ్యక్తి భూమి పై ఉంటూ ఆకాశం వైపు చూస్తూ ఆకాశంలో గాలి పటాలు ఎగురవేస్తూ పందాలు కాయడం ప్రత్యేకత సంతరించుకుందన్నారు . మకర సంక్రాంతి వచ్చిందంటే చాలు పెద్దలు, పిల్లలు గాలి పటాలు నగరాల్లో పల్లెల్లో ఎగురవేస్తుంటారు. పురాణాల్లో చూస్తే త్రేతా యుగంలో శ్రీరాముడు తన సోదరులతో హనుమంతుని తోపాటు గాలి పటాలు ఎగురవేశారని తెలుస్తుందని, చరిత్ర చూస్తే క్రీ.శ 206 సంవత్సరంలో దుర్మార్గుడైన రాజును ఓడించేందుకు హేన్ చక్రవర్తి రాజు కోటను స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో కోటకు సొరంగ మార్గం త్రవ్వేందుకు దూరం కొలవటానికి కోట పైకి గాలి పటం దానికి దారం కట్టి ఎగురవేసి దారం ఎంత పొడవు వుందో అంతే పొడవు సొరంగం త్రవ్వి కోటను స్వాధీనపరచుకున్నాడని తెలిపారు . గాలి పటంపై తెలుగులోనూ హిందీలోను సినిమాలు,పాటలు కూడా వచ్చాయని, వాటిలో కృష్ణ, విజయనిర్మల, ఎస్.వి.రంగారావు నటించిన 'గాలి పటాలు, హిందీలో రాజేంద్ర కుమార్, మాల సిన్హా నటించిన 'పతంగ్ణ, రాజేష్ ఖన్నా, ఆశా పరేఖ్ నటించిన సూపర్ హిట్ చిత్రం 'కటి పతంగ్ణ, సినిమా పాటల్లో అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'తోడి కోడళ్లు' లో గాలి పటం గాలి పటం రంగుల గాలి పటం అనే పాట, రామ్ రహీం లో చిత్రంలో చంద్ర మోహన్, రోజా రమణిల పాట ఎగిరే గాలి పటానికి దారం ఆధారం అనే పాట, రాజేంద్ర ప్రసాద్ నటించిన స్నేహం చిత్రంలో ఎగిరేసే గాలి పటాలు, దొంగాట దాగుడు మూతలు పాటలు అప్పుడప్పుడు వింటుఉంటామని, హిందీ సినిమా పాటలు చూస్తే కటి పతంగ్ లో సినిమాలోని నా కోహి ఉమంగ్ హై;నా కోహి తరంగ్ హై, మేరీ జిందగి ఏక్ కటి పతంగ్,భాభి చిత్రంలోని చలి చలి రే పతంగ్,లతా మంగేష్కర్, రఫీ పాడిన కోరె పే పతంగ్ ఉడితి లాంటి పాటలు హిట్ పాటలుగా నిలిచాయన్నారు. గాలి పటాలను హిందీలో పతంగ్ అని అర్థం. గాలి పటాలు భారత దేశంలో కాక చైనా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఎగురవేస్తుంటారు. గుజరాత్ ప్రజలు సంక్రాంతి పండుగ సమయాల్లో కైట్ ఫెస్టివల్ నిర్వహించి భారీ సంఖ్యలో పాల్గొనడం ప్రపంచ ప్రసిద్ధి. ఈ గాలి పటాలు ఎగురవేసేటప్పుడు నిలబడి ఆకాశం వైపు చూడటం వలన కంటి చూపు పెరుగుతాయని,శరీర కండరాలకు మంచి వ్యాయాయం చేకూరుస్తుందని అంటారు.చలి కాలంలో పగటి పూట ఎండలో నిలబడి గాలి పటాలు ఎగురవేస్తే దేహానికి సూర్యరశ్మి తగిలి మన శరీరంలోని బాక్టీరీయా నశించి ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉంటుందన్నారు . ఈ గాలి పటాలు ఎగురవేయడంలో వినోదంతో పాటు విషాదాలు సంభవించే అవకాశం ఉంది. ఎత్తైన భవనాల మీద, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, సెల్ ఫోన్ టవర్స్ వద్ద నుంచి గాలి పటాలు ఎగురవేస్తే భవనాల పై నుంచి క్రింద పడటం, విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది.



## నెట్ బాల్ సీనియర్ జాతీయస్థాయి పోటీలకు: ఆదర్శ విద్యార్థినీ సాయి దీక్ష ఎంపిక

**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ సిఈసి చదువుకుంటున్న విద్యార్థినీ బొట్టుపల్లి సాయి దీక్ష 43 సీనియర్ నేషనల్ నెట్ బాల్ అసోసియేషన్ చాంపియన్షిప్ ఈ నెల 11నుండి 14వరకు జీఎంసి ఇండోర్ స్టేడియం గచ్చిబౌలి హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ దుర్గం మహేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ బి.తిరుపతి, నెట్ బాల్ జిల్లా అధ్యక్షుడు అలీ బిన్ అహ్మద్ అభినందనలు తెలిపారు. మరింతగా విజయాన్ని కైవసం చేసుకోవాలని జిల్లాకు,కళాశాలకు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరుకు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## న్యాయవాదిగా,సమాజసేవకునిగా జావీద్ ఖాన్ సేవలు దోహదపడతాయి:ఎమ్మెల్సీ

**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** గత నెలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన న్యాయవాది జావీద్ అలీ ఖాన్ ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సి దండే విట్టల్ ని మర్యాదపూర్వకంగా కసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విట్టల్ పార్టీ కండువా కప్పి జావీద్ అలీ ఖాన్ ని సాదరంగా ఆహ్వానించారు.ఒకరికొకరు శాలువలతో సత్కరించారు. దీంతో స్థానికంగా పార్టీ బలోపేతానికి శుభ సూచిక సంచరించింది. ఈ సందర్భంగా దండే విట్టల్ మాట్లాడుతూ.. జావీద్ అలీ ఖాన్ చేరికతో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టమైందని అన్నారు. న్యాయవాదిగా, సమాజసేవకునిగా జావీద్ ఖాన్ సేవలు ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం జావీద్ అలీ ఖాన్ మాట్లాడుతూ..సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను తీర్చే ఎజెండగా ప్రజల హృదయాల్లో గొప్ప నాయకుడిగా ముద్ర వేస్తానన్నారు.





## డిసిసి బ్యాంక్ అప్రైజర్ జిల్లా అధ్యక్షుడిగా గంగాధర్

**జన్నారం,జనవరి11(ప్రజాజ్యోతి) :** డిసిసి బ్యాంక్ అప్రైజర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు గా కడార్ల గంగ నర్సయ్య, సెక్రటరీ గా శ్రీరామోజు నరేష్, కోశాధికారి గా శ్రీరామోజు శరత్, శ్రీరామోజు బుపేష్, కార్యవర్గ సభ్యులు గా నవీన్, బాలయ్య, వెంకటాచారి ,శ్రీనివాస్, మురళి లుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జిల్లా గంగాధర్ కు సన్మానం చేశారు. నూతన అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ అప్రైజర్లకు ఏ సమస్యలు ఉన్న వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని హమలివాడ, బృందావనం కాలనీలలో ఆడపడుచులకు చీరల పంపిణీ



**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని (మంచిర్యాల మున్సిపాలిటీ) హమలివాడ , బృందావనం కాలనీలలో కీ.శే.కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆడపడుచు అండా-దండా మన సాగరన్న అంటూ మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ఆడపడుచులకు చీరల పంపిణీ చేశారు . బతుకమ్మ పండుగకు ఇవ్వవల సిన చీరలను సంక్రాంతి పండుగ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గం లో పంపిణీ చేస్తున్నట్లు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు తెలిపారు . మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని (మంచిర్యాల మున్సిపాలిటీ) హమలివాడ, బృందావనం కాలనీ లో 3,4,5,12,13, 14,15,16,17,18 వార్డుల్లోని ఆడపడుచులందరికీ చీరాలను పంపిణీ చేసి తర్వాత ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు మున్నూరు కాపులు సత్తాచాటాలి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం
- మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** రానున్న మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణా వ్యాప్తంగా బీసీలు, మున్నూరు కాపులు ఐఖ్యత చాటి సత్తాచాటాలని తెలంగాణా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు. ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్ లో మున్నూరు కాపు సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేష్ అధ్యక్షతన మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళణం, సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సత్తన్న, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోట శ్రీనివాస్ లు మాట్లడారు . తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులున్నారని చెప్పారు. బీసీలు రాష్ట్రంలో 56 శాతం ఉన్నారని, అందులో 18 శాతం మున్నూరు కాపులున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో 70 వేల ఓటర్లున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులు ఐఖ్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక మంది కాపు ప్రజా ప్రతినిదులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాపులను ఐఖ్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు. సంఘం బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సత్తన్న, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిది భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటి సభ్యులు పెంచాల వేణు, పెద్దపల్లి కోటిలింగం, ధర్ని మధూకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, నాయకులు పడాల రవిందర్, మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్, వార్డు కన్వీనర్లు పానగంటి వినయ్, ఆకుల లక్ష్మన్, రాళ్లబండి రాజన్న, సకినాల నర్సయ్య, సిద్ధం నారాయణ, గుమ్మడి తిరుపతి, ఉడెం వెంకటస్వామి, అడె మధూకర్, సీపతి సదయ్య, అగ్గు సాగర్, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, రౌతు సత్యనారాయణ, అగ్గు సాగర్, పూదరి కృష్ణ, ముదాం గోపాల్, ధర్ని మల్లేశం, డేగ శ్రీనివాస్, పేర రాజు పాల్గొన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణా వ్యాప్తంగా బీసీలు, మున్నూరు కాపులు ఐఖ్యత చాటి సత్తాచాటాలని తెలంగాణా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు.

# సంక్రాంతి ముగ్గులు వేసి ముందస్తు సంబరాలు విజయవంతం చేయడంలో మహిళల కృషి గొప్పది

- టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి

**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** సంక్రాంతి ముగ్గులు వేసి ముందస్తు సంబరాలు విజయవంతం చేయడంలో టిఎన్జీవో కాలనీ మహిళల కృషి గొప్పదని మంచిర్యాల టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి కొనియాడారు. టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆదివారం టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ముఖ్యఅతిథిగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీమతి భాగ్యవతి , విశిష్ట అతిథులుగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి హబీబ్ హుస్సేన్ , బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి , పుప్పాల హనుమంత రావు, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి నాగేశ్వరరావు, కోశాధికారి సైశీడ్ల మొండయ్య , అసోసియేట్ అధ్యక్షులు భూముల పొన్న మల్లయ్య , శ్రీపతి బాపురావు , మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ లు హాజరు అయ్యారు. సంక్రాంతి పర్వదినము పురస్కరించుకొని టీఎన్జీవో కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు . పండుగలు వచ్చిన మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు . అదేవిధంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ప్రోగ్రాం కు టీఎన్జీవో కాలనీ మహిళలు, సభ్యుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, టీఎన్జీవో కాలనీలో ప్రతి పండుగను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తున్నారని తెలిపారు .ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి కేజియా రాణి తిరుపతి , రాంకుమార్ , సంయుక్త కార్యదర్శి శ్రీమతి సునీత , ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ , టిఎన్జీవో కాలనీ లోని మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.. సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మెమొంటో తో పాటు ప్రథమ స్థానం వారికి మూడు వేలు, ద్వితీయ స్థానం వారికి రెండు వేలు, తృతీయ స్థానం వారికి వెయ్యి రూపాయలను అందజేశారు . అదేవిధంగా పిల్లలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాల అధికారి హనుమంతరావు సతీమణి శ్రీమతి జ్యోతి బహుమతులను ప్రధానం చేశారు. అదే విధంగా సంక్రాంతి ముగ్గుల పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ ప్రైజులను కూడా బహుమతి ప్రధానం చేశారు.





# గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాడు

- ఆదివాసీల ఆత్మీయుడు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ వర్ధంతి గణనీయంగా
- ఆదివాసి కోలవార్ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు: మల్లేష్

**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనం నందు ఆదివాసీల ఆత్మబంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు.ఆదివాసి కొలవార్ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూ.. జూన్ 22, 1909న జన్మించిన డార్ఫ్ 1930లో లండన్ విశ్వవిద్యాలయం నుండి ఆంత్రోపాలజీలో డాక్టరేట్ పొందాడు.అతను అనేక దేశాలకు వెళ్లి స్థానిక తెగల జీవనశైలి మరియు పరిస్థితులను అధ్యయనం చేశాడు. అడవులు, కొండలు, గుట్టల మధ్య విచ్చలవిడిగా ఉన్న గిరిజన గుడిసెలలోని గిరిజనుల జీవన స్థితిగతులను అధ్యయనం చేసేందుకు వచ్చిన ప్రొ.క్రిస్టఫర్ వాన్ ఫ్యూరర్ హైమన్ డోర్ఫ్ వారి అభ్యున్నతికి కృషి చేసి వారికి ఆత్మీయుడిగా నిలిచారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాడు.తమ భాష మాట్లాడే వ్యక్తి కాదు, తమ ప్రాంత వాసి కాదు, మర్లవాయి గ్రామానికి చెందిన లచ్చు పటేల్ దగ్గరకు వెళ్లేందుకు సంకోచించినప్పుడు ఆశ్రయం కల్పించాడు.అయితే మూరుమూల ప్రాంతంలోని గిరిజన గ్రామమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో హైమన డార్ఫ్ తన భార్య బేటీ ఎలిజబెత్ తో కలిసి స్థిర నివాసం ఏర్పరుచుకుని పరిశోధనలు కొనసాగించారు అని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మిశ్రం రాజారాం, పెద్దల సంతోష్, సంద్ర మల్లేష్, సిడం వెంకటేష్, పెదం ధర్మయ్య, మైకల్ జాక్సన్, పెద్దల రవి తదతరులు పాల్గొన్నారు.

# మార్లవాయిలో ఘనంగా డార్ఫ్ దంపతుల 39వ వర్ధంతి సభ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11 ప్రజా జ్యోతి:** ఆదివాసీ సమాజానికి ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ -- బెట్టి ఎలిజబెత్ దంపతుల 39వ వర్ధంతి సభను ఆదివారం జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క డార్ఫ్ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సభలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే, ఎస్పీ నికిత పంత్ తదితరులు పాల్గొన్నారు. సుగుణక్క తెలిపారు, డార్ఫ్ స్మృతి వనం, కాంస్య విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.91 లక్షల నిధులను మంజూరు చేసినట్లు. ఆయన మాట్లాడుతూ, “హైమన్ డార్ఫ్ సేవా స్ఫూర్తి ఆధారంగా అధికారులు పనిచేయాలి. ఆదివాసీ గూడాల్లో రహదారులు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలి. డార్ఫ్ దంపతుల సేవలను స్మరిస్తూ ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని చెప్పారు.



# గత నాలుగు సంవత్సరాల నుంచి పరిశ్రమను లాకౌట్ చేసి కార్మికులను రోడ్డు మీద యాజమాన్యం పడవేసింది



**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** గత నాలుగు సంవత్సరాల నుంచి మంచిర్యాల ఎంసిసి పరిశ్రమను లాకౌట్ చేసి కార్మికులను రోడ్డు మీద యాజమాన్యం పడవేసిందని భారతీయ జనతా పార్టీ నాయకులు తుల మధుసూదన్ రావు ఆరోపించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిమెంట్ పరిశ్రమ ముందు ఎంసిసి కార్మికులు చేపట్టిన రిలే నిరసన దీక్ష ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నది . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిమెంట్ పరిశ్రమ ముందు ఎంసిసి కార్మికులు చేపట్టిన రిలే నిరసన దీక్ష కార్యక్రమాలకు ఆదివారం వివిధ పార్టీల, ప్రజా సంఘాల ,ఉద్యోగ సంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఇప్పుడు ఫ్యాక్టరీని బ్యాంకు వాళ్లు వేల మేసే పరిస్థితికి యాజమాన్యం తీసుకొచ్చిందని, ఇందువల్ల ఈ ప్రాంతంలో ఉన్న సిమెంటు పరిశ్రమ బందు కావడమే కాకుండా ఈ ప్రాంత ప్రజల ఉద్యోగ ఉపాధి అవకాశాలన్నీ కూడా దెబ్బతిన్నాయని అన్నారు. సాధారణంగా పరిశ్రమలు నష్టాల్లోకి వెళ్ళినప్పుడు మాత్రమే సంస్థలు మూసివేస్తారు కానీ, ఇక్కడ ఈ పరిశ్రమ లాభాల్లో ఉండగానే దీనిని కుట్రపూరితంగా మూసివేశారని ఆరోపించారు. పరిశ్రమను నడిపించే దానికంటే దీనిని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చుకున్నట్లయితే అతి తక్కువ సమయంలోనే పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించాలనే దుర్బుద్ధితోనే యాజమాన్యం ఈ పరిశ్రమను ఉద్దేశపూర్వకంగా మూసివేసిందన్నారు. మూసివేసి నాలుగు సంవత్సరాలు అయినా కూడా గతంలో ఉన్న ప్రభుత్వం ఏ ఒక్కనాడు కూడా కార్మికుల కోసం కానీ ,ఈ ప్రాంత ప్రయోజనాల కోసం కానీ పరిశ్రమను తెరిచే ప్రయత్నం చేయలేదని, ఇప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పరిశ్రమ తిరిగి ప్రారంభిస్తారేమోనని ఆశాభావం ఉండగా, పరిశ్రమలకు సంబంధించిన మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పరిశ్రమ తిరిగి ప్రారంభించడంలో విఫలం చెందారని విమర్శించారు . కనీసం నిరసనలు తెలుపుతున్న కార్మికుల కోసం ఒక్కరోజు కూడా వారు ఆ ప్రాంతానికి రాకకపోవడం బాధాకరమని తెలిపారు. విద్యుత్ బకాయిలు ఉన్న పరిశ్రమ యాజమాన్యం విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రభుత్వము పరిశ్రమకు సీల్ చేసినప్పటికీ, యాజమాన్యం దొంగతనాన పరిశ్రమ వెనుక భాగం నుంచి అక్రమంగా పరిశ్రమ మిషనరీ అమ్ముకోవడం జరిగిందని దీనిని నరికట్టణంలో స్థానిక అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. వివేక్ వెంకటస్వామి తండ్రి వెంకట స్వామి సింగరేణి సంస్థ మనుగడ కోసం ఆనాడు కేంద్ర ప్రభుత్వం ద్వారా మారిటోరియం విధించి కోట్లాది రూపాయల డబ్బులను ఇప్పించడం ద్వారా సింగరేణి ఖాయిలా పరిశ్రమల జాబితా నుంచి బయటపడి మనుగడ సాధించిందని, అదేవిధంగా ఈ పరిశ్రమను కూడా ఆదుకోవాలని కోరారు. మంత్రిగ ఇటు ప్రభుత్వంతో కార్మికులతో చర్చలు జరిపి పరిశ్రమ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేయటానికి అన్ని రాజకీయ పార్టీలు సంసిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. తుల మధుసూదన్ రావు తో పాటు కనుకుంట్ల మల్లయ్య, జయ రావు, అన్నం రమేష్, ప్రదీప్, విశ్వనాధ్, రాధేశ్యామ్, వైకుంఠం, రవూఫా, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీయులకు కార్పొరేషన్,మున్సిపల్ ఎన్నికల్లో సరియైన ప్రాతినిధ్యం కల్పించాలి



**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** : పద్మశాలీయులకు రానున్న కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో సరియైన ప్రాతినిధ్యం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలకు మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు . మంచిర్యాల జిల్లాలో వచ్చే నెలలో ఫిబ్రవరిలో జరిగే జిల్లాలోని చెన్నూర్ , లక్షెట్టిపేట, మంచిర్యాల కార్పొరేషన్, క్యాతనపెల్లి , బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలి సామాజిక వర్గానికి సరైన విధంగా ప్రాతినిధ్యం కల్పించాలని ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం లో జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు నాయకులు విజ్ఞప్తి చేశారు.మంచిర్యాల జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలియులు రాజకీయ పార్టీల గెలుపు ఓటములను నిర్ణయించే సత్తా ఉన్న మా కులస్తులను గత జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో సరైన ప్రాతినిధ్యం అవకాశాలు జిల్లాలోని ఏ ఒక్క రాజకీయ పార్టీ కల్పించలేదని , అవకాశాలు ఇవ్వలేదని నేడు జరిగిన సమావేశం అభిప్రాయపడి, విచారంను వ్యక్తం చేశారు .కావున ఫిబ్రవరిలో జరగనున్న కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లోనైనా పద్మశాలి సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు మా కులస్తులకు కౌన్సిలర్ గా కార్పొరేటర్స్ గా పోటీ చేసే సరైన విధంగా ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సమావేశం పార్టీ నాయకత్వాలను కోరారు. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన గొప్ప నాయకుడు తెలంగాణ తొలి దశ మలిదశ పోరాటంలో తన మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి తన చివరి ఊపిరి ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన యోధుడు మూడు తరాల ఉద్యమకారుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంశ్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను కోరుతూ, జిల్లా కేంద్రంలో జరిగిన పద్మశాలి సంఘం సమావేశం తీర్మానం చేశారు .ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య , ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అంకం చంద్రయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి అడివర్ల రాజేశం, నాయకులు ఎం సత్యనారాయణ , బి దామోదర్, కే రమేష్, లక్ష్మణ్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పాలనలో దళితులకు చేసింది ఏమి లేదు

చెన్నూరు పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ

**మంచిర్యాల/చెన్నూర్ , 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** బిఆర్ఎస్ పాలనలో దళితులకు చేసింది ఏమి లేదని, చెన్నూర్ పట్టణ లోని ఇందిర నగర్ లోని దళితులను,ప్రజలను పట్టించుకోవడమే పాపం గా మారిందని చెన్నూరు పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ అన్నారు . 5వ వార్డ్ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగు నీటికి ఇబ్బందిపడుతున్నారని తెలుసుకొని మంత్రి డాక్టర్ గడ్డం వివేక వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణకి వారి సమస్యలను చెప్పుకున్నారు . వారు వెంటనే స్పందించి త్రాగు నీటి సమస్యను పరిష్కరించారు. దాంతో 5వ వర్డ్ ఇంచార్జ్ లో చెన్నూరు పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ, చెన్నూరి రాజేష్, ఏమది సుల్తాన్, తగరం రాము.పోగుల లచ్చన్న గార్ల తో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడి వెంటనే ఆ వాడల్లో సమస్యలను ఉండకూడదని వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు . ఆదివారం బోరు వెల్ వేయడానికి నాయకులు, అక్కడి ప్రజలు పూజలు చేశారు . అలాగే రోడ్డు , డ్రైనేజ్, స్ట్రీట్ లైటింగ్ సమస్యలు కూడా ఈ కొద్ది కాలంలో పూర్తి చేస్తానని ఆ వాడల్లోని ప్రజలకు మంత్రి భరోసా ఇచ్చినందున ఐదో వార్డ్ ప్రజలు, నాయకులు మంత్రికి, ఎంపికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు .

# అగర్‌గూడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** అగర్‌గూడ గ్రామంలో సెయింట్ క్లారెట్ స్కూల్,మండల పెంచికల్‌పేట్ వారి ముందడుగుతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరానికి మంచిర్యాల సంతోమ్ హాస్పిటల్ నుండి వైద్య బృందం హాజరైంది.డా.జోఫియా, టియా మరియు కుసుమం ఈ శిబిరాన్ని నడిపించారు.సుమారు 140 మంది ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని డాక్టర్‌ను సంప్రదించి ఉచిత మందులు పొందారని వైద్య బృందం తెలిపారు.అగర్‌గూడ గ్రామ ప్రజలు స్కూల్ మేనేజ్‌మెంట్ టీమ్‌కు, ఫాదర్ నాయిజు, ఫాదర్ జోజో మరియు ఫాదర్ సునీల్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది అగర్‌గూడ గ్రామ ప్రజలకు గొప్ప వైద్య సహాయం లభించిన ఒక మధురమైన సందర్భంగా నిలిచిందని స్థానికులు, గ్రామస్తులు పేర్కొన్నారు.



# పులి దాడిలో లేగ దూడ మృతి; రైతుకు తక్షణ నష్టపరిహారం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11 ప్రజా జ్యోతి:** కాగజ్‌నగర్ మండలం లోని మాలిని గ్రామానికి చెందిన రైతు తెలంగ్ రావు లేగ దూడతో మేతకు వెళ్ళగా పులి దాడికి గురయ్యాడు. ఈ దాడిలో లేగ దూడ మృతి చెందడంతో గ్రామస్తుల్లో భయం నెలకొంది. సానుకూల స్పందనగా, ఆదివారం అటవీశాఖ అధికారులు మాలిని గ్రామానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి తక్షణ నష్టపరిహారం రూ.5,000 అందజేయగా, పూర్తి నష్టపరిహారం త్వరలో ఇవ్వబడుతుందని ఎఫ్ఆర్ఓ గోవింద్ చంద్ సర్దార్ వెల్లడించారు. డివైఆర్ఓ ఝాన్సీ లక్ష్మి, ఎఫ్‌బీఓలు శ్రీనివాస్ ప్రభాకర్, మరియు ఎనిమల్ ట్రాకర్స్ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. పులి-- మానవ ఘర్షణలను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దఅటవీశాఖ అధికారులు అంటున్నారు, "మన వన్యప్రాణులలోకి అడుగుపెట్టిన ప్రతిసంఘటనలో ప్రమాదం తప్పదు. ప్రభుత్వం బాధితుల కుటుంబాలకు సానుకూల చర్యలు తీసుకుంటుంది. వారు పేర్కొన్నారు



# ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు

**ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్**

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 11 ప్రజా జ్యోతి:** ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు అని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ - జెట్టి ఎలిజిబెత్ దంపతుల 39 వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్. పి. నితికా పంత్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, గిరిజన సంఘాల నాయకులతో కలిసి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్- జెట్టి ఎలిజిబెత్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు ఆదివాసీల ఆత్మబంధువులు అని, మార్లవాయి ఎంతో చారిత్రాత్మక ప్రాంతమని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంతం వారు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించాలని, గిరిజనుల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు ఈ ప్రాంతంలో తిరిగి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒకే నివేదిక తయారుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు స్వాతంత్రం రాకముందే ఈ ప్రాంతంలో పర్యటించి గిరిజనులతో మమేకమై ఆదివాసీల చైతన్యం కోసం కృషి చేశారని, హైమన్ మానవ పరిణామ పర్యావరణవేత్త, గొప్ప శాస్త్రవేత్త అని తెలిపారు.



ఈ ప్రాంత సమస్యలను గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేశారని, వీరి స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఆదివాసీలు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతుల పేరిట స్మృతి వనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

**కొమరం భీం ఆసిఫాబాద్**

జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ ఆదివాసి ప్రజలకు ఎంతో మేలు చేసిన మహనీయులు హైమన్ డార్ఫ్ దంపతులు అని అన్నారు. మార్లవాయి అనేది ఒక ప్రాంతం మాత్రమే కాదని, ఇది ఒక పవిత్ర స్థలమని, ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, వాటిని ముందు తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఆదివాసి ప్రజలకు విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి కోసం హైమన్ డార్ఫ్ దంపతులు కృషి చేశారని అన్నారు. ఆదివాసి ప్రజలకు అన్ని వేళలా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ఏమైనా సమస్య ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

# స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న.ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఘనంగా వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు**

**జన్నారం,జనవరి11(ప్రజాజ్యోతి)** స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప పోరాట వీరుడు వడ్డె ఓబన్న అని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కొనియాడారు. జన్నారం మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు.స్వాతంత్ర్యం సాధించే సమయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా ఉండి



సమరయోధులు వడ్డెర ఓబన్న కూడా పోరాటం చేసి తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు.ఆయన చరిత్ర చిరస్మరణీయం, జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం సాగించిన వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరమూ కృషి చేయాలన్నారు.

# మహిళ ఐఏఎస్ అధికారిణులపై దుష్ప్రచారం ఖండనీయం -- ఐఎన్టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్.



**మంచిర్యాల, జనవరి 11(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో మహిళ ఐఏఎస్ అధికారిణులపై జరుగుతున్న విష ప్రచారం అత్యంత బాధాకరమని, ఇటువంటి అనుచిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐఎన్టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ అధికారిణుల గౌరవాన్ని దెబ్బతీసేలా, ప్రజాస్వామ్య విలువలను మంటగలిపేలా అసభ్య పదజాలంతో ప్రచారం చేయడం తీవ్రంగా దిగ్భ్రాంతికరమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మహిళ ఐఏఎస్ అధికారిణులపై కావాలనే దుష్ప్రచారం చేయడం వెనుక దురుద్దేశం ఉందన్నారు. ఇలాంటి ప్రచారాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళ అధికారులపై జరుగుతున్న ఈ దుష్ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**మంచిర్యాల, 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీమతి భాగ్యవతి ఆధ్వర్యం లో ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దుర్గా ప్రసాద్, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ మంచిర్యాల జిల్లా, కిషన్ డి ఆర్ డి ఓ మంచిర్యాల జిల్లా , టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి , వడ్డెర కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సేవలను అందరు కొనియాడారు . టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, వడ్డే ఓబన్న చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి పుప్పాల హనుమంత రావు , టి ఎన్ జి ఓ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ అనుకోడా జీపీ ప్రధాన రహదారి ప్రక్కన బోరింగ్ మరమ్మత్తులు చేయాలని,,



వార్డు సభ్యులు మల్లయ్య...



**చింతలమానేపల్లి :జనవరి 11,(ప్రజాజ్యోతి ).** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడా లో ప్రధాన రహదారి 3వ వార్డులో గల బోరింగ్ చెడిపోయి గత నెలలుగడుస్తున్న మరమ్మత్తులు చేయడం లేదని వార్డు సభ్యులు మల్లయ్య తెలిపారు. రహదారి వెంట వచ్చి పోయే ప్రయాణికులకు, వార్డువారికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇట్టి విషయం పై సర్పంచ్ కు రిపోర్టర్ చరవాణి ద్వారా వివరణ కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే బోరింగ్ మరమ్మత్తులు చేపిస్తానని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆ ధికారులు స్పందించి చెడిపోయిన బిరింగ్ మరమ్మత్తులు చేయాలని వార్డు సభ్యులు మల్లయ్య పేర్కొన్నారు.

# చైనా మాంజ కు చెక్:విక్రయాలపై ప్రత్యేక దాడులు, సోదాలు

**ఆసిఫాబాద్,జనవరి 11 (ప్రజాజ్యోతి):** పక్షులకు, మనుషులకు ప్రాణాంతకంగా మారిన చైనా మాంజ నైలాన్ దారం వినియోగం, విక్రయాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చైనా మాంజ నిల్వలు, అక్రమ విక్రయాలపై ప్రత్యేక దాడులు, సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే పలుచోట్ల చైనా మాంజను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చైనా మాంజ కారణంగా ప్రతి సంవత్సరం అనేక పక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పాదచారులకు తీవ్ర గాయాలు జరిగి ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. చైనా మాంజ విక్రయం, నిల్వ, వినియోగం నేరమని, దీనిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు, గాలిపటాల విక్రేతలు నిషేధిత మాంజను విక్రయించకూడదని, ప్రజలు కూడా ఇటువంటి మాంజను ఉపయోగించకుండా బాధ్యతగా వ్యవహరించాలని



సూచించారు. అలాగే, చైనా మాంజ విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ కోరారు.ప్రజల సహకారంతోనే ఈ ప్రమాదకర మాంజను పూర్తిగా నియంత్రించగలమని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ పక్షుల సంరక్షణ, ప్రజల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఈ చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు.

# సేవా జీవితానికి ఘన స్మరణొ మార్లవాయిలో డార్ఫ్ దంపతుల వర్ధంతి

**ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర్ శ్యామ్ నాయక్**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11 ప్రజా జ్యోతి:** ఆదివాసీ సమాజానికి ప్రియమైన ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ -- బెట్టి ఎలిజబెత్ దంపతుల 39వ వర్ధంతి సభను జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర్ శ్యామ్ నాయక్ డార్ఫ్ దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించడం ఈ కార్యక్రమానికి ముఖ్య హైలైట్‌గా నిలిచింది. సభలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే, ఎస్పీ నికిత పంత్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఇర్కుల మంగ, కుడిమెత విశ్వనాథ్, స్థానిక సర్పంచ్ కనక ప్రతిభ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సభలో డార్ఫ్ దంపతుల సేవా జీవితాన్ని స్మరించిన ప్రసంగాలు, ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి, స్థానికులు దీనిని స్ఫూర్తిదాయకంగా పేర్కొన్నారు.



# కిష్టాపూర్ గ్రామ పంచాయతీ లో సంక్రాంతి ఎడ్ల పందాలు

**మంచిర్యాల/జైపూర్ , 11, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా లోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ లో సంక్రాంతి ని పురస్కరించుకొని ఎడ్ల పందాలను గ్రామ సంఘం తరుపున నిర్వహించారు. ఈ పోటీలో జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ శివారులో ప్రకృతి వనం వద్ద ప్రతి ఏటా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎడ్ల పందాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ దుర్గమ్ మహేష్ కొబ్బరికాయ కొట్టి ఎద్దుల పోటీని ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. రైతులు పశువులకు ఇచ్చే గౌరవం తెలిపే ఈ సంక్రాంతి ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేసే ఈ పండగ సందర్భంగా ఎడ్ల పందాల పోటీలను నిర్వహించారు. వేగంగా దూసుకుపోయే ఎడ్ల జట్లు . వాటిని నడిపే సారదుల నైపుణ్యం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పోటీలను తిలకించడానికి జిల్లాలోని నలుమూలల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ ఎడ్ల పందేలలో రెడ్డి అభయ దేవ (మందమర్రి)కు మొదటి బహుమతి 11 వేలు . మోత్కూరు శ్రీనివాస్ (మంచిర్యాల) కు రెండో బహుమతి 9 వేలు . జలంపల్లి గణపతి చిన్న( వెంకటాపూర్) కు మూడవ బహుమతి 8 వేలను బహుకరించారు.

